శ్రీరస్తు

దసరా పద్యములు



ఇయ్యది,

నిష్టల వేంకటసోమయాజిచే రచియింపబడి

ప్రచురింపబడియె.

వేంకటేశ్వర ప్రింటింగువర్క్సు,

అనకాపల్లి.

1918

వెల ఒక అణా.



శ్రీరస్తు.

దసరాపద్యములు.

—॥ శ్రీ వేంకటేశ్వస్తు. ॥—

శ్రీ వేంకటేశ్వరా చిన్మయాకార
పాలితమునిజాల వరరమాలోల
భక్తకల్పద్రుమా శ్రితశుభనామ
పరమపావననామ శ్రీభవోద్దామ
రాక్షసారివిరామ రణరంగభీమ
నిఖిలసజ్జనకామ నీరదశ్యామ
అలిమేలుమంగేశ యఖిలభువనేశ
దండమ్ముగొనుమునే దండసంరక్ష
పాలింపవేమమ్ము పక్షీంద్రగమన
శరజాక్ష నేత్రి సత్కరుణాసముద్ర ॥జయా॥

గణపతి.

శ్రీపార్వతీపుత్ర శ్రితలోకమిత్ర
పరమపావనగాత్ర భవ్యచారిత్ర
రాజీవదళనేత్ర రాజసత్పాత్ర
నీకుమ్రొక్కెదనయ్య నిందువేడుకను
ఏకదంతానేక నేకదండములు
మోదకప్రియమాకు మోదంబుతోడ
కార్యవిఘ్నములేమి కలుగకుండంగ
కరుణించికాపాడు కరిరాజవదన
పప్పుబెల్లములుమా పాలగలిగించు
గోప్యనాథసహోదరా గుహునకిష్టుండ ||జయ||

సరస్వతి.

పద్మసంభవురాణి పరమకళ్యాణి
అమరుపల్లవపాణి యళినీలవేణి
పుస్తకాంచితపాణి పూతగీర్వాణి
కామరూపిణిహంస గమనభద్రాణి

వాణిమావాక్కుల స్వాబిలుమాయమ్మ
నిన్నుపూజింతుమో నీరజాతాక్షి
దేవకార్యార్థమై దేవినీవెపుడు
సాహాయ్యపడుదువు సంబరమ్మునను
మాయందుదయయుంచి మాపాలగల్గి
సకలవిద్యలునేర్పి సాదరంబుగను
పంచిపెద్దలజేసి పేరొందజేసి
ఆయురారోగ్యంబు లక్ష్మితార్థములు
కడగానరాకుండ కరుణింపవమ్మ
బాలురమగుమమ్ము పాలింపవమ్మ ॥జయా॥

—♦ దమయంతి.

భీమావనీనాథు ప్రియపుత్రియైన
దమయంతినలుడను ధరణీశునకును
పత్నియైసకల సంపత్తులనొంచి
సంతానవతియయ్యె నంతాత్మవిభుడు
పుష్కరుండనునొక్క భూపాలుతోడ
పాచికలాడితన వైభవంబెల్ల

నోడెనుదమయంతి యుర్వీశుతోడ
నడవులకేగి కడు యిడుమలంబడియు
కలిదోషహరముగుదు కాంతుడంతటను
మరలపుష్కరునితో పాచికలనాడి
కైకొనియె రాజ్యమ్ము ఘనసంపదలను
అంతదమయంతి తనయాత్మేశుగూడి
సురుచిరానందసం భరితయైయుండె ॥జయా॥

—సావిత్రి—

బుధులారవినుడియీ భూమండలమున
భావినీమణులందు బరమకళ్యాణి
సుగుణసంపత్తిచే శోభిల్లునదియు,
పతివ్రతాతిలకమై వరలుసావిత్రి
పతియల్పజీవియు భాగ్యరహితుడును
పదహీనుడుఘోర వనవాసియనియు
వినిబంధువెంతచె ప్పినను తావినక
పరిణయంబయె సత్య వంతభూపాలు

నిరతంబుపతిభక్తి నిష్ఠతోనెరపు
సత్యవంతునకవసానకాలంబు
డాయంగబతివెంట నాయింతియేగి
శమనువేవిధముల సన్నుతింపుచును
పతినిక్రమ్మరనుజీవితునిజేయించె
రవితనూజునిమిగుల ప్రార్థించికడకు
మామకురాజ్యమ్ము మరలనిప్పించె
దృష్టిమాంద్యముబాపి కష్టములుద్రోసి
ఉత్తమామలకునానందమొనరించె
ఈపుణ్యచరితమ్ము నెవరుచదివినను
విగతపాపాత్ములై వెలయుదురుభువిని ||జయ||

—— ఉత్తరకుమారప్రజ్ఞలు. ——

వినవమ్మజననికురు వీరులందఱును
మనగోవులనుబట్టు కొనిపోయిరమ్మ
జనకుడాలమున సుశర్మనువధించి
అలనుమరలింప వరియెవ్వరోవ

నీకు చిత్రముబుట్టె నేమిసేయుదును.
నేనుపోయినపరుల నిమిషంబులోన
గెండి[illegible]కసువిన్న దండిశూరుండ
రథ[illegible] నడనే[illegible] సారథిగా[illegible]లేడు
అట్టిన[illegible]సే పా[illegible]మునయింట
[illegible] సైన్యమును
[illegible]ట్టిలోన బాహాదర్పమున
నాశౌర్యనాధైర్య నాపౌరుషములు
గనపరుపగాదగిన కాలంబువచ్చె
గానిసారథిలేని కారణంబునను
భీరునిగతినింట దూఱగావలసె
దుర్యోధనాదియోధు లనేకమ్మునను
ద్రుంచివైతునుజనులు మించిపొగడగను
భీష్మద్రోణాదులను భీతిల్లజేసి
సకలసేనాధిపుల సమయించివైతు
కౌరవుల్ నాతోడ గలహించిరన్న
సర్వవైభవనముల్ నాకుసిగ్గవును. ॥జయా॥

—• రుక్మిణీకల్యాణము •—

శ్రీమహావిష్ణుండు శ్రీకృష్ణయాఖ్య
దేవకీసుతుడగుచు తేజరిల్లగను
శ్రీదేవి రుక్మిణిగ జన్మించె భీష్మ
కుండను భూపాల కమలాతురా యా
నంత నెలతకు వయస్సంపూర్ణ మవంగ
జనకుడాదిగ బంధు జనులు రుక్మిణిని
శ్రీకృష్ణునకు బెండ్లి చేయనూహింప
నన్నయారుక్మితా నడ్డంబువచ్చి
శిశుపాలునకు బెండ్లి సేతునని పలికె
అనగ రుక్మిణి తన యన్న [illegible]
హరి [illegible] టయు
శిశుపాలు [illegible]
పట్టుదలయును [illegible] వసుధా [illegible] రేంద్రు
రావించి చెప్పి శ్రీ [illegible]
బంపె సందేశమ్ము బా [illegible] డంత
వెళ్లెను బోయి గోపబాలునకు

వినిపించెరుక్మిణీ విన్నపంబులను
అంతశ్రీకృష్ణుండు హర్షించిమదిని
రాజలోకంబడచి రాజముఖిగొనగ
జనియెకుండినపురికి సాహసంబునను
ఇంతలోశిశుపాలు డెలమిరుక్మిణిని
తానుపెండ్లాడంగ దలచియేతెంచె
సకలరాజులుచూడ సత్వరంబునను
పక్షీంద్రుసహిఁబట్ట బరతెంచుకరణి
హరిరుక్మిణింగొంచు నరిగెతనపురికి
శిశుపాలుడంతగడు సిగ్గొందిచనియె
రుక్మికృష్ణునిపైకి క్రోధియైరాగ
దనుజారిరుక్మికిం దలమూతగొరిగె
వైదర్భిపెండ్లాడె వాసుదేవుండు
ఈపుణ్యచరితంబు నెవరుచదివినను
నిఖిలసంపదలచే నెగడుదురుభువిని ||జయా||

ఇలలోనరాజ మహేంద్రియను పురమున్న
పాలించుచున్నట్టి ప్రభువరేణ్యుండు
రాజనరేంద్రుడను రత్నాంగియనెడు
స్త్రీరత్నముపెండ్లి చేసికొనిసకల
సౌఖ్యమ్ములనుబొంది సంతానరతుడై
కాలకంఠునిగూర్చి ఘనతపము చేయ
లింగడొసంగ సారంగధరుడనపుడు
అంతనాపుత్త్రుని నర్మిలింబెరుప
జవ్వనవంతుడౌ జనకుడాతనికి
పరిణయముసేయనుతు ప్రతిబింబములను
పటములందునవ్రాసి పలురాష్ట్రములకు
బంపెసుతుకీడైన వనితజూచుటకు
అంతనొకదేశమున నతిరూపవతియు
చిత్రాంగియనుదాని చిత్రపటమ్మును
కనిరాజుమోహించి కపటమునదాని
తానెపెండ్లియాడె తనయునకునూపు

..లాతికక్రమముగా సారంగధరుని
జన్మనసుగుణముల్ చక్కదనములును
వినివానిగామించి విరహాబ్ధిమునుగు
నంతలోనృపుడు మృగయార్థమైవనికి
నరుగంగసారంగ ధరునిమదిగోరె
నటమంత్రిహితులతో నారాజసుతుడు
..ప్రకటముగా కాళి పథముకేగిరించె
నదిమొందుగోక చిత్రాంగిసౌధమున
వాలంగదెలిసికొని పట్టిచిత్రాంగి
దానికై సారంగ ధరుడుచిత్రాంగి
వేడుకొననీకకడు విరహవేదనచే
పొందుగోరగవాడు పొమ్మంచు లేచి
వచ్చిహితులకుదెల్ప భవనంబుజేరె
చిత్రాంగికోపించి శీఘ్రమునవతికి
సుతునిపై కొండెము లూనటిగాజెప్ప
కోపించియారాజు కొమరునింటట్టి
కాలుసేతులనవని ఖండింపజేసె

అంతనాసారంగు డా_ర్తినొందంగ
ధరణియాతనిపూర్వ చరితమ్ము జెప్పె
ఆలోనమునియొక కండారోదనమ్ము
వినివచ్చిసారంగు వీక్షించికరుణ
గొనిపోయిగడుసమ్మ తినివానిబెంచె
కాలుసేతులునొసగ గాకుమారుండు
తల్లిదండ్రులచూడ తపసిసెలవొంది
వెడలివారలగాంచి వేట్కతోమరల
మునినాథుసేవింప జనుదెంచెవనికి
రాజరుషియైవాడు రాజిలుచుండె ||జయా||

—దశావతారములు.—

సోమకుడువార్ధిలో శ్రుతులదాచంగ
మత్స్యమైగొనిన శ్రీమత్స్యావతార
సురవీర్తికై వార్ధి జొరిశర్పరమున
కుధరమెత్తినయట్టి కూర్మావతార

కనకాక్షుపిలవాఁధ గ్రలఁసేవించంగ
పందివైపగఁగాన్న వరాహావతార
భక్తునిబాధించు పసిడికశిపుఁబొట్టి
శిక్షించినట్టినర సింహావతార
బలికల్మిహరియించి పాకారికిచ్చ
పరిణుతిగాంచినయట్టి వామనావతార
మునిసుతువై రాజ మూకమర్దించి
పరిబలిసభార్గవ రామావతార
రఘువంశభవుఁడవై రావణుజంపి
రాజ్యమేలినరఘు రామావతార
ఖలుప్రలంబాసురుని ఖండించిజగతి
రక్షించినట్టిబల రామావతార
ధరపరిబుద్ధుడవౌచు ధర్మంబునిల్పి
పరిజలపాలించిన బౌద్ధావతార
కలిదోషమెడలించి శరణాగతులఁ
గాచిదుష్టులజంపు కల్క్యవతార
మేమెల్లనీకీర్తినీ పరిభావములు

గీ ౹౹ంతట మొప్పుకు రక్షింపుమో దేవ ॥జయా॥

దసరాకట్నమివ్వనివారిని యిమ్మనియడుగుట

ఏమండిదొరగారు యేటేటమేము
దసరాకువచ్చితమ దర్శనము చేయ
పద్యములుచదువమని పట్టుపట్టెదరు
కట్నమన్నంతనే యట్టెలేచెదరు
బాలురమమ్మిట్లు బాధించమీకు
యేమిలాభించునో యెరిగింపుడయ్య
అయ్యవారును మేము అనుదినంబిట్లు
తిరిగితిరిగికాళ్లు దిగలాగుచుండె
నిలబెట్టమాకేమి నిలువుజీతములు
ముట్టజెప్పెదరయ్య మీమాటమేల
ఈదలచుకున్న మాకీయుడీవేగ
లేకున్న చెప్పుడీ మీకుపుణ్యమ్ము
కట్నమందక కాని కదలరీగురువు
అట్టెయుంచివమాకు వాయాసమయ్య ॥జయా॥

అంగదరాయభారము.

వినవో రావణా విశదంబుగాను
రక్కసులబరిమార్ప రాజీవభవుడు
దేవేంద్రుడాదిగా దేవతుల్వేడ
నాదివిష్ణుశ్రీరాముడై యవతరించె
వానిభార్యయుసీత వరలక్ష్మిసుమ్మ
దానిదెచ్చితివేల తగునెయింకైన
సీతనర్పించియా శ్రీరామువా...
పద్మయుగ్మముకేగి భ్రీతుడవిూబాగ ॥జయా॥

మొదటిభాగము సంపూర్ణము.